Digital Marketing:
To Advertise in the site
Contact No:+91 9603462716
digitalmarketing@sakshi.com

e-paper
click to download

Download
Toolbar



# స్వాతంత్య్ర వేడుకల్లో 'తాల్' జానపదం



లండన్: బ్రిటన్‌లో అల్లర్ల మూలంగా ఆలస్యంగా జరిగిన భారత స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) సంప్రదాయ జానపద నృత్యాలను ప్రదర్శించింది. భారత్‌లోని వివిధ రాష్ట్రాల సాంప్రదాయ నృత్యాలు, వంటకాలను ప్రదర్శించిన ఈ వేడుకల్లో తెలుగు జానపద రీతులకు ప్రత్యేక ప్రశంసలు లభించడం విశేషం!. ఐసీసీఆర్- నెహ్రూ సెంటర్ ఆధ్వర్యంలో జింఖానా క్లబ్ మైదానంలో సెప్టెంబర్ 18న నిర్వహించిన 64వ భారత స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో సుమారు నాలుగువేల మంది ప్రవాస భారతీయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.




ఈ సందర్భంగా భాతర సమ్మిళిత సంస్కృతిని ప్రతిబింబించే విధంగా వివిధ రాష్ట్రాల సంప్రదాయ నృత్యరీతులను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ జానపద నృత్యాలను ప్రదర్శించే అవకాశం 'తాల్'కు దక్కింది. ఈ కార్యక్రమంలో భారత రాయబారి రాజేష్ ప్రసాద్ మాట్లాడుతూ, మొదటిసారిగా ప్రదర్శించిన తెలుగు జానపద నృత్యకారులను ప్రత్యేకంగా ప్రశంసించారు. 'తాల్' సాంస్కృతిక కేంద్ర నృత్య శిక్షకురాలు శ్రీమతి మీరా బృందం- ఐశ్వర్య, పూజ, సువర్చల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని 'తాల్' మహిళా విభాగ కార్యదర్శి శ్రీమతి ధర్మావతి పర్యవేక్షణలో కొనసాగింది.

More Headlines

| | |
|---|---|
| బతుకమ్మ ఉత్సవాల సమయసారణి | సందడిగా షికాగోలో 'చీతా' బతుకమ్మ |
| ప్రవాస వ్యాపార సాధికారతకు '1మైన్' | భారత ఐటీ నిపుణులకు కెనడా 'ఓకే' |
| జేడ్ గూడీ ఫోన్ ట్యాపింగ్? | ముంబై చేరుకున్న పారిస్ హిల్టన్ |
| ఢిల్లీ ఫార్ములావన్ రేసులో లేడీగాగా | అన్నా పాక్ పర్యటన యోచనపై గుస్సా |
| 'నాటా' కనెక్టికట్ వాలీబాల్ టోర్నమెంట్ | క్యాన్సర్ బాధితుల సహాయార్థం... |
| కెనడాలో టీడీఎఫ్ బతుకమ్మ సన్నాహం | పొంచివున్న కరెన్సీ యుద్ధం: ప్రణబ్ |
| బోస్టన్ వర్సిటీకి ఎన్నారై భూరివిరాళం | పెరిగిన హెచ్1బీ వీసా తిరస్కృతి రేటు |
| ప్రవాస ఉమ్మడి కుటుంబం అరెస్ట్ | విశాఖ జిల్లాలో హజ్ యాత్రికులకు శిక్షణ |
| అమెరికా సంస్కృతిపై పరిశోధనలు జరగాలి | 'నాటా' వైద్య శిబిరానికి విశేష స్పందన |
| ఆస్ట్రేలియా వీసా నిబంధనలు సరళతరం | అనాథ చిన్నారులకై డీటీఏ మారథన్ |

1 2 3 4

Back to Listing Page